మ్యానిఫెస్టోను అమలు చేయాలి

- ఎమ్మెల్యే సంజయ్ కుమార్
- జగిత్యాల రూరల్, అర్బన్, సారంగాపూర్‌కు చెందిన 56 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

సారంగాపూర్: కల్యాణలక్ష్మి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల రూరల్/సారంగాపూర్ డిసెంబర్ 30: కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలోని అంశాలను అమలు చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కోరారు. శనివారం జగిత్యాల రూరల్ తహసీల్దార్ కార్యాలయంలో మండలానికి చెందిన 21 మందికి, జగిత్యాల అర్బన్ మండలానికి చెంది న నలుగురికి, సారంగాపూర్ రైతు వేదిక ఆవరణలో 31 మందికి కల్యాణలక్ష్మి చెక్కులను జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు. అనంతరం ఆయాచోట్ల ఎమ్మెల్యే మాట్లాడుతూ, కేసీఆర్ అన్నివర్గాలకు కల్యాణలక్ష్మి పథకాన్ని అందించారన్నారు. చెక్కుల పంపిణీ కార్యక్రమానికి అధికార పార్టీ నేతల ఒత్తిడితోనే అధికారులు ఫ్లెక్సీ ఏర్పాటు చేయలేదని మండిపడ్డారు. కల్యాణలక్ష్మి పథకంలో భాగంగా తాను స్వయంగా మహిళలకు ఇచ్చే చీర కానుకను యథావిధిగా అందిస్తానని స్పష్టం చేశారు. గ్రామాల్లో బెల్ట్ షాపులను రద్దు చేస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఇంకా అమలు కాలేదని గుర్తు చేశారు. డిగ్రీ చదివే యువతులకు స్కూటీ ఇస్తామని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చారని, వాటిని అమలు చేయాలని అన్నారు. ప్రజాపాలన దరఖాస్తులు దళారులకు అనుకూలంగా ఉన్నాయని అన్నారు. జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత మాట్లాడుతూ, ఆడబిడ్డలకు ఎమ్మెల్యే సంజయ్ సొంత ఖర్చుతో కానుకలు ఇస్తుంటే అధికార పార్టీ నాయకులు తప్పుబట్టడం చాలా బాధాకరం అని అన్నారు. రైతులు సాగు ప్రారంభించినప్పటికీ ఇంత వరకు రైతు బంధు అమలు కాలేదన్నారు. నూతన రేషన్ కార్డులు మంజూరు చేసిన తర్వాత ప్రజాపాలను పెడితే బాగుండేదేని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రజలకు దరఖాస్తులు అందుబాటులో లేకపోవడం గందరగోళం కలిగిస్తున్నదన్నారు. జగిత్యాల రూరల్ తహసీల్దార్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో జడ్పీటీసీ మహేశ్, ఎంపీపీ రాజేంద్రప్రసాద్, మాజీ ఏఎంసీ చైర్మన్ దామోదర్ రావు, బీఆర్ఎస్ అధ్యక్షుడు బాల ముకుందం, సర్పంచుల ఫోరం అధ్యక్షులు చెరుకు జాన్, సర్పంచులు తిరుపతి, ప్రవీణ్, మహేశ్వర్ రా వు, సరోజన-మల్లారెడ్డి, సత్తమ్మ-గంగారాం, తిరుపతి, గంగనర్సు, రాజన్న, మమత, సతీశ్, ప్రభాకర్, అంజయ్య, స్వప్న, రాజేశ్వర్‌రెడ్డి, నారాయణ, లక్ష్మి, శంకర్, సురేంధర్ రెడ్డి, గంగాధర్, ఆనంద్ రావు, రాజిరెడ్డి, శేఖర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఒడ్డెరకాలనీ జీపీ భవనం ప్రారంభం

సారంగాపూర్, డిసెంబర్ 30: ఒడ్డెరకాలనీ గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ అన్ని రంగాల్లో ముందు వరుసలో ఉందన్నారు. కాం గ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో యు వతకు మొండిచేయి చూపిందని విమర్శించారు. యువ వికాసం పథకాన్ని హైదరాబాద్ యూ త్ డిక్లెరేషన్‌లో చెప్పారని, ఇప్పుడు దాని ఊసేలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రొటోకాల్ విషయంలో కక్ష సాధింపు చర్యలకు ఉపక్రమించిందన్నారు. కార్యక్రమాల్లో జడ్పీటీసీ మేడిపెల్లి మనోహర్ రెడ్డి, వైస్ ఎంపీపీ సోల్లు సురేందర్, పార్టీ మండలాధ్యక్షుడు గుర్రాల రాజేందర్ రె డ్డి, ప్రధాన కార్యదర్శి తోడేటి శేఖర్ గౌడ్, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు జోగినిపెల్లి సుధాకర్‌రావు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు పల్లపు వెంకటేశ్, జమున, ఎడమల జ య-లక్ష్మారెడ్డి, శ్రీలత-శ్రీనివాస్, పాంపర్తి లక్ష్మి, అర్రె లక్ష్మి, సింగిల్ విండో చైర్మన్ గురునాథం మల్లారెడ్డి, వైస్ చైర్మన్ బాపిరాజు, మం డల యూత్ అధ్యక్షుడు మదన్‌కుమార్, జాగృ తి అధ్యక్షుడు బైరవేని మహేశ్, రమేశ్, జగన్, సాంబారి గంగాధర్, బండెల రవి, నర్సింహారెడ్డి, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి: ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా దరఖాస్తును స్వీకరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్
- మెట్‌పల్లి, కోరుట్లతోపాటు పలు గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమం పరిశీలన

పథకాలకు దరఖాస్తు చేసుకోవాలి

మెట్‌పల్లి, డిసెంబర్ 30: అర్హులైన ప్రతి ఒక్కరూ ఆరు గ్యారెంటీలు పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు. శనివారం మెట్‌పల్లి పట్టణంలోని కళానగర్ (పదో వార్డు)లో నిర్వహించిన ప్రజాపాలన కేంద్రాన్ని పరిశీలించి, దరఖాస్తుల స్వీకరణను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దరఖాస్తుల కోసం ప్రజలు ఇబ్బంది పడకుండా చూడాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిప ల్ అధ్యక్షురాలు రాణవేని సుజాత, ఉపాధ్యక్షుడు బోయినపల్లి చంద్రశేఖర్‌రావు, ఎంపీపీ మారు సాయిరెడ్డి, మెప్మా సీవో గంగరాణి, నాయకులు రాజగోపాల్, చంద్రమాణిక్యం ఉన్నారు.

ప్రజలకు ఇబ్బందులు కలుగవద్దు

కోరుట్ల, డిసెంబర్ 30: ప్రజా పాలన దరఖాస్తు ఫారంలు స్వీకరిస్తున్న కేంద్రాల వద్ద ప్రభుత్వం ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల అన్నారు. శనివారం పట్టణంలోని పలు వార్డుల్లో ప్రజాపాలన దరఖాస్తు ఫారం స్వీకరణ కేంద్రాలను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రాల వద్ద ప్రజల ఇబ్బందులను గుర్తించిన ఎమ్మెల్యే సంజయ్ అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి కేంద్రం వద్ద తగినన్ని దరఖాస్తు ఫారాలు అందుబాటులో లేకుండా పోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, జిరాక్స్ పత్రాలు, ఫొటోల కోసం రూ. 400 వరకు ఖర్చు చేయాల్సి వస్తుందన్నారు. 2014లో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ స ర్వే మాదిరిగా ఇంటింటికీ వెళ్లి సర్వే చేపడితే బాగుంటుందని సూచించారు. కార్యక్రమం లో మున్సిపల్ ఉపాధ్యక్షుడు గడ్డమీది పవన్, కమిషనర్ రాజేశ్వర్, బీఆర్ఎస్ పట్టణ, మండలాధ్యక్షులు అన్నం అనిల్, దారిశెట్టి రాజేశ్, ప్రధాన కార్యదర్శి గుడ్ల మనోహర్, కౌన్సిలర్లు, ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి మండలంలో

మెట్‌పల్లి రూరల్, డిసెంబర్ 30: ప్రజాపాలనలో దరఖాస్తుల స్వీకరణ శనివారం ఆత్మకూర్, జగ్గసాగర్, మేడిపల్లి గ్రామాల్లో కొనసాగగా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ దరఖాస్తుల స్వీకరణను పరిశీలించారు.

మోహన్‌రావుపేటలో

కోరుట్ల రూరల్, డిసెంబర్ 30 : మోహన్‌రావుపేటలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పరిశీలించి, అధికారులకు పలు సూచనలిచ్చారు. సర్పంచులు రాజేశ్, మల్లారెడ్డి, జడ్పీటీసీ దారిశెట్టి లావణ్య, ఎంపీటీసీ చేపూరి కృష్ణారెడ్డి, ఆర్ఐ రాజారాం, కార్యదర్శులు గంగాజల, శ్రీనివాస్ ఉన్నారు.

సిరిపూర్ సహకార సంఘం మాజీ సీఈవో అరెస్ట్

మల్లాపూర్, డిసెంబర్ 27: మండలంలోని సిరిపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ సీఈవో కొత్తకొండ పరమేశ్‌ను అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ నవీన్‌కుమార్ శనివారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. సహకార సంఘం పరిధిలోని రైతుల పేరిట రూ.2.15 కోట్ల మేర డబ్బులను తీసుకొని, రైతులు, సంస్థను మోసం చేశాడని ప్రస్తుత సహకార సంఘం చైర్మన్ బద్దం అంజిరెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో మెట్‌పల్లి సీఐ లక్ష్మీనారాయణ నేతృత్వంలో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. రైతుల పేరిట రుణాలు తీసుకుని రైతులు, సహకార సంఘాన్ని మోసం చేసినట్లు దర్యాప్తులో తేలిందన్నారు. దీంతో నిందితుడిని అరెస్ట్ చేసి మెట్‌పల్లి కోర్టులో హాజరు పర్చి, జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

అంజన్న ఆలయంలో భక్తుల రద్దీ

మల్యాల, డిసెంబర్ 30: కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి సన్నిధిలో శనివారం భక్తుల రద్దీ నెలకొంది. భక్తులు వేకువజాము నుంచే స్వామివారి దర్శనానికి క్యూలో నిల్చున్నారు. స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఏఈవో బుద్ధి శ్రీనివాస్ నేతృత్వంలో భక్తులకు ఇబ్బందులు కలుగకుండా తగిన చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకుడు సునీల్, ఆలయ ఇన్‌స్పెక్టర్లు జెమిని శ్రీనివాస్, సంపత్, లక్ష్మారెడ్డి, లక్ష్మీరాజం, పోలీస్ శాఖ ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కొండగట్టులో తలనీలాల సేకరణ టెండర్ వాయిదా

మల్యాల, డిసెంబర్ 30: కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి సన్నిధిలో తలనీలాల బహిరంగ టెండర్ ప్రక్రియను వాయిదా వేసినట్లు ఈవో టంకశాల వెంకటేశం శనివారం తెలిపారు. ఈ మేరకు టెండర్ల నిర్వహణకు అధికారులు ఏర్పాటు చేయగా ఎవరూ ఆసక్తి చూపకపోవడంతో కార్యక్రమాన్ని వాయిదా వేసినట్లు దేవాదాయ ధర్మాదాయ కమిషనర్‌కు నివేదించినట్లు వివరించారు.

ఫ్యాషన్ డిజైనింగ్‌లో మహిళ లకు ఉచిత శిక్షణ

జగిత్యాల రూరల్, డిసెంబర్ 30: తక్కళ్లపల్లి గ్రామంలో శనివారం స్పందన ఎన్‌జీవో, నాబార్డ్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత ఫ్యాషన్ డిజైనింగ్‌లో శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పందన సంస్థ ఆర్గనైజర్ శోభారాణి మాట్లాడుతూ, 15 రోజుల శిక్షణ కాలంలో భోజనం, గౌరవ భత్యం, శిక్షణ పూర్తయ్యాక ధ్రువీకరణ పత్రం అందిస్తామన్నారు. కార్యక్రమంలో టీ లైఫ్ జిల్లా ఆర్గనైజర్ పొన్నాల శిరీష రెడ్డి, సర్పంచ్ జయపాల్ రెడ్డి, మహేశ్వర్ రావు, ఏపీఎం గంగాధర్, వీవోఏలు, సంఘ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే సహకార సంఘాల ధ్యేయం

డీసీఎమ్మెస్ చైర్మన్ డాక్టర్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి

ధర్మపురి, డిసెంబర్ 30: రైతు సంక్షేమమే సహకార సంఘాల ధ్యేయమని కరీంనగర్ డీసీఎమ్మెస్ చైర్మన్ డా.ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. వ్యవసాయ అవసరాలైన బావి తవ్వకాలు, పైప్‌లైన్ నిర్మాణాల కోసం సహకార సంఘ పరిధిలోని పలువురు రైతులకు రూ.21లక్షల రుణాలు అందజేశారు. కార్యక్రమంలో సహకార సంఘ ఉపాధ్యక్షుడు శేర్ల రాజేశం, డైరెక్టర్లు పెరుమాండ్ల ఎల్లాగౌడ్, సీఈవో రాజేశ్ ఉన్నారు.

'ప్రగతి' విద్యార్థుల క్షేత్ర పర్యటన

రాయికల్, డిసెంబర్ 30: పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాలకు చెందిన 6 నుంచి 9వ తరగతి విద్యార్థులు శనివారం తెలంగాణ గ్రామీణ బ్యాంక్, రేగుంటలోని వృద్ధాశ్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా 7, 8 తరగతుల విద్యార్థులు తెలంగాణ గ్రామీణ బ్యాంకును సందర్శించారు. బ్యాంకింగ్ సేవలను విద్యార్థులకు తెలియజేశారు. అలాగే వృద్ధాశ్రమానికి విద్యార్థులు 25 కిలోల బియ్యం, పండ్లు, బ్రెడ్, అల్పాహారాన్ని అందజేశారు. విద్యార్థులు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ వృద్ధులతో కలిసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ బాలె జయశ్రీ-శేఖర్, అకడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఆరవల్లి యువకుడి దుర్మరణం

పెగడపల్లి, డిసెంబర్ 30: ఆరవల్లికి చెందిన సిరిపురం చైతన్య (31) శనివారం హైదరాబాద్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు సిరిపురం శంకరయ్య-విజయ ఒక్కగానొక్క కొడుకు చైతన్య కొంత కాలంగా హైదరాబాద్‌లో ఉంటూ ప్రైవేట్‌గా ఉద్యోగం చేస్తున్నాడు. శనివారం ఉదయం బైక్‌పై ఆఫీస్‌కు వెళ్తుండగా, ఎదురుగా వస్తున్న లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఎదిగి వచ్చిన కొడుకు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు. సర్పంచ్ ఉప్పలంచ లక్ష్మణ్, ఎంపీటీసీ గంగారెడ్డి సంతాపం వ్యక్తం చేశారు.

జ్ఞానోదయలో ముందస్తు న్యూ ఇయర్ వేడుకలు

మెట్‌పల్లి, డిసెంబర్30:పట్టణంలోని జ్ఞానోదయ డిగ్రీ, పీజీ కళాశాలలో శనివారం ముందస్తు న్యూఇయర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కేక్‌ను కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్, ప్రిన్సిపాల్ సంతోష్, వైస్ ప్రిన్సిపాల్ రాజు, డైరెక్టర్ కమలాకర్ పాల్గొన్నారు.

ఏపీఎంగా దేవరాజం బాధ్యతల స్వీకరణ

మల్లాపూర్, డిసెంబర్ 30: మల్లాపూర్ మండల సెర్ప్ (ఐకేపీ) ఏపీఎంగా దేవరాజం శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు దేవరాజం జిల్లా ప్రధాన కార్యాలయంలో విధులను నిర్వహించి మల్లాపూర్ మండలానికి బదిలీపై వచ్చారు.

సాయి జీనియస్‌లో ప్రొఫెషనల్ డే

కోరుట్ల, డిసెంబర్ 30: పట్టణంలోని సాయి జీనియస్ హైస్కూల్లో శనివారం ప్రొఫెషనల్స్ డే నిర్వహించారు. విద్యార్థులు వివిధ వృత్తి పనుల వేషధారణలో అకట్టుకున్నారు. కరస్పాండెంట్ రమేశ్, ప్రిన్సిపాల్ సుధా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

జగిత్యాల టౌన్, డిసెంబర్ 30: జిల్లా కేంద్రంలోని ఎన్ఎస్‌వీ జూనియర్ కళాశాల 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆర్‌కే, ఎన్ఎస్‌వీ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూట్ చైర్మన్ యాద రామకృష్ణ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌వీ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పల్లెర్ల నరేశ్, ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీని కలిసిన ఎమ్మెల్యే

జగిత్యాల, డిసెంబర్ 30: జిల్లా కేంద్రంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణను ఆయన నివాసంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించారు. ఆయన వెంట జగిత్యాల పట్టణ బీఆర్ఎస్ నాయకులు గోలి శ్రీనివాస్, గట్టు సతీశ్, బాల ముకుందం, సమిండ్ల శ్రీనివాస్, నాగుల కిషన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా దరఖాస్తు ఫారాలు

జగిత్యాల, డిసెంబర్ 30: ఆరు గ్యారంటీ పథకాలకు దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన ఫారాలను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ పంచాయతీ, మున్సిపల్, మండల అభివృద్ధి అధికారి, తహసీల్దార్ కార్యాలయాల్లో ఫారాలను పొందవచ్చని పేర్కొన్నారు. రేషన్‌కార్డ్ కోసం దరఖాస్తు చేసుకునే వారు ప్రజా పాలన జరిగే సమావేశాల్లో తెల్ల కాగితంపై దరఖాస్తు రాసి ప్రత్యేక కౌంటర్‌లో అందజేయాలని లేదా మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

మారుతీనగర్, డిసెంబర్ 30: పెయింటింగ్ పనులు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్న చిలుక మనోజ్ ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబానికి శనివారం మెట్‌పల్లి డివిజన్ పెయింటర్స్ అండ్ పీవోపీ వర్కర్స్ యూనియన్ సభ్యులు రూ. 10 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు గణేశ్, ఉపాధ్యక్షుడు ఎల్లేశ్, సంఘ సభ్యులు గౌస్, మహేశ్, రాజశేఖర్, అజయ్, కుటుంబ సభ్యులు ఉన్నారు.

జడ్పీ ఉపాధ్యక్షుడి పరామర్శ

మేడిపల్లి, డిశంబర్ 30 : వల్లంపల్లికి చెందిన చంద్రగిరి రాజయ్య శుక్రవారం మృతి చెందాడు. జడ్పీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్‌రావు శనివారం రాజయ్య కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన వెంట పలువురున్నారు.

ఆరుగురి నిందితుల అరెస్ట్

మెట్‌పల్లి, డిసెంబర్ 30: కోర్టులో ట్రయల్‌లో నడుస్తున్న వివిధ కేసులకు సంబంధించి హాజరు కాకుండా తప్పించుకు తిరుగుతున్న ఆరుగురి నిందితులను అరెస్ట్ చేసినట్లు మెట్‌పల్లి ఎస్ఐ చిరంజీవి శనివారం తెలిపారు. అరెస్టయిన వారిలో మెట్‌పల్లి మండలం వేంపేటకు చెందిన జెల్ల రమేశ్, మహేశ్, మెట్‌పల్లి పట్టణంలోని దుబ్బవాడకు చెందిన పుత్తేపు రాజేందర్, వెల్లుల్లకు చెందిన బొబ్బిలి శ్రీనివాస్, మెట్‌పల్లికి చెందిన సింగం గ్రహీత్, మార్గం అభిషేక్ ఉన్నారన్నారు. వీరిని మెజిస్ట్రేట్ ముందు హాజరు పర్చగా రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

ఆధార్ సెంటర్‌ను ప్రారంభించాలి

ధర్మపురి, డిసెంబర్ 30: ధర్మపురిలో ఆధార్ కార్డ్ సెంటర్‌ను వెంటనే ప్రారంభించాలని కోరుతూ బీజేపీ పట్టణాధ్యక్షుడు బెజ్జారపు లవణ్ ఆధ్వర్యంలో శనివారం ధర్మపురి తహసీల్ కార్యాలయంలో డీటీ సుమన్ కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి పల్లి శ్రీనివాస్, నాయకులు ఆకుల శ్రీనివాస్, పల్లెర్ల సురేందర్, తిర్మందాసు సత్యనారాయణ, గాజు భాస్కర్, అప్పం మల్లేశ్, కస్తూరి రాజన్న, వెల్గందుల ప్రణీత్, అప్పం శ్రీనివాస్ ఉన్నారు.

యూఎస్‌సీ నంబర్ రాయాలి

జగిత్యాల, డిసెంబర్ 30: ప్రజా పాలన కార్యక్రమంలో గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగిస్తున్న వారంతా తమ దరఖాస్తు ఫారంలో యూఎస్‌సీ(యూనిఫైడ్ సర్వీస్ కనెక్షన్) నంబర్ మాత్రమే రాసి ఇవ్వాలని జిల్లా విద్యుత్ శాఖ అధికారి జీ సత్యనారాయణ తెలిపారు. అలాగే వినియోగదారులు పాత బకాయిలు ఉంటే వెంటనే చెల్లించాలని పేర్కొన్నారు.

కొడిమ్యాల సెర్ప్ ఏపీఎంగా రాజేశ్

కొడిమ్యాల, డిసెంబర్ 30: సెర్ప్ (శ్రీ దుర్గా మండల సమాఖ్య) ఏపీఎంగా జిల్లా కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న రాజేశ్ బదిలీపై శనివారం కొడిమ్యాలకు వచ్చారు. అక్కడ మార్కెటింగ్ ఏపీఎంగా విధులు నిర్వహిస్తూ బదిలీపై రాగ ఇక్కడ ఇన్‌చార్జి ఏపీఎంగా విధులు నిర్వహిస్తున్న సీసీ వొడ్నాల రాజు మేడిపల్లి మండలానికి బదిలీపై వెళ్లారు.

ఆరు గ్యారెంటీలను అమలు చేస్తాం

ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

రాజారాంపల్లిలో దరఖాస్తులు తీసుకుంటున్న ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్

పెగడపల్లి/వెల్గటూర్, డిసెంబర్ 30: ఆరు గ్యారెంటీలను వంద శాతం అమలు చేస్తామని ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ స్పష్టం చేశారు. శనివారం పెగడపల్లితో పాటు, నందగిరి, వెల్గటూర్ మండలం రాజారాంపల్లిలో నిర్వహించిన ప్రజాపాలన అభయహస్తం గ్రామ సభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు 100 రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పారు. ఇది వరకే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అమలు చేశామని, మిగిలిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత, మహాలక్ష్మి పథకాలకు సంబంధించి ఈ నెల 28 నుంచి జనవరి 6 వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నారని తెలిపారు. ఈ ప్రక్రియ పూర్తి కాగానే అర్హులను ఎంపిక చేసి, పథకాలు అమలు చేస్తామని వివరించారు. దరఖాస్తులను అధికారులు తప్పని సరిగా స్వీకరించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి స్వయంగా దరఖాస్తులు స్వీకరించి అధికారులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ శోభ-సురేందర్‌రెడ్డి, జడ్పీటీసీ రాజేందర్‌రావు, నియోజకవర్గ, మండల ప్రత్యేకా ధికారులు లక్ష్మీనారాయణ, వేణుగోపాల్‌రావు, ఎంపీడీవో పుల్లయ్య, తహసీల్దార్ ఎంఏ ఫారూఖ్, ఎంపీవో మహేందర్, ఎస్సై సతీశ్, సర్పంచులు మేర్గు శ్రీనివాస్, రాకేశ్, హారిక, వైస్ ఎంపీపీ గంగాధర్, ఎంపీటీసీ విజయలక్ష్మి, రాజారాంపల్లిలో జరిగిన కార్యక్రమంలో సర్పంచులు లక్ష్మి, తిరుపతి, శేఖర్, లావణ్య, మురళి, ఎంపీటీసీ మల్లేశం, స్పెషల్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ, తహసీల్దార్ ఉదయ్, ఎంపీవో శ్రీనివాస్ ఉన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

భూషన్‌రావుపేటలో మాట్లాడుతున్న విప్ ఆది శ్రీనివాస్

కథలాపూర్, డిసెంబర్ 30 : పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం భూషణ్‌రావుపేట, అంబారిపేటలో నిర్వహిస్తున్న ప్రజా పాలన గ్రామసభలను విప్ ప్రారంభించి మాట్లాడారు. అర్హులైన వారిని గుర్తించి ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమం లో ఎంపీపీ రేవతి, జడ్పీటీసీ భూమయ్య, సర్పంచులు సులోచన, శ్రీనివాస్, ఎంపీటీసీలు ఆంజనేయులు, ప్రేమల గంగారాజం, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సౌజన్య, ఎంపీడీవో జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

ఆది శ్రీనివాస్‌కు సన్మానం

మేడిపల్లి, డిసెంబర్ 30 : భీమారం మండలం మన్నెగూడెం సబ్ స్టేషన్‌లో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను ట్రాన్స్‌కో డీఈ తిరుపతి, ఏడీఈ బొప్పరాతి రఘుపతి శనివారం సన్మానించారు. కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఏఈ హరిప్రసాద్, నవీన్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

కోరుట్లలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

కోరుట్ల, డిసెంబర్ 30: పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో జాతీయ రహదారిపై శనివారం పోలీసులు డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ఐదుగురిపై కేసు నమోదు చేసి ఆరు వాహనాలను సీజ్ చేశారు. ఇక్కడ ఎస్ఐ కిరణ్‌కుమార్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

న్యూ ఇయర్ ప్రశాంతంగా జరుపుకోవాలి

జగిత్యాల, డిసెంబర్ 30: నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ ప్రజలకు సూచించారు. జిల్లా పరిధిలోని ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ఎ లాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్‌శాఖ తరపున భద్రతా ఏర్పాట్లు చేయనున్నట్లు పేర్కొన్నారు. నూతన సంవత్సర వేడుకుల సందర్భంగా ఏర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమాలకు అయినా నిర్వాహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుంచి ముందస్తు అనుమతులు తీ సుకోవాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరంగా నిర్వహిస్తామని చెప్పారు. బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఇబ్రహీంపట్నం: డబ్బ గ్రామంలో దరఖాస్తుల నమోదు ప్రక్రియను పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో

ప్రశాంతంగా ప్రజాపాలన

మొత్తం 53,237 దరఖాస్తులు

జగిత్యాల, డిసెంబర్ 30: జిల్లాలో నిర్వహించిన ప్రజాపాలన మూడోరోజైన శనివారం ప్రశాంతంగా జరిగిందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రభ